రాగం : రాగమాలిక
తాళం : చతురస్ర (క), కహరువా (హిం),
పట్‌దీప్ (హిం)

రచన : కీ॥శే॥ డా॥ దాశరథి
సంగీతం : ఎం. చిత్తరంజన్
గానం : బృందగానం

# 36. మనదేశం భారతదేశం

ప॥ మనదేశం భారతదేశం - మనరాష్ట్రం ఆంధ్రప్రదేశం

శుభచరిత సుగుణోపేత - జనవినుత మహిమోపేత

మాతా భరతమాత -మన - మాతా భరత మాతా ॥మనదేశం॥

చ॥1 కులభేదం మనకెందుకని లేనేలేదు

మతభేదం మనకెందుకని రానేరాదు

కర్షకులం మనమందరము - కార్మికులం మనమందరము

కర్షకులం కార్మికులం అందరము మనమందరము

కష్టించి పనిచేస్తాము కలసి మెలసి జీవిస్తాము ॥మనదేశం॥

చ॥2 మనతల్లి దీవెనలుంటే మనబాపు మాటలు వింటే

సాధించని దేముంటుంది బాధనేది ఏముంటుంది

మట్టిలోని బంగారం మనిషిలోని అనురాగం

చెట్టుపుట్టలన్నీ మనవే చేలన్నీ మనవే మనవే ॥మనదేశం॥

చ॥3 తెలుగు తల్లి కోవెలలోన పలికింది పావనవీణ

ఏడుకోట్ల తెలుగు ప్రజాళి ఆనందంగా వుండాలి

మువ్వన్నెల జెండా అదిగో హరివిల్లై విరిసిందదిగో

ఆ జెండా నీడల్లోనే ఐక్యంగా జీవించాలి ॥మనదేశం॥